


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 22, జూలై 2025 | 16 పేజీలు


# అధికారులు అప్రమత్తంగా ఉండాలి : సీఎం





- భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి..
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు..
- నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
- వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ
- రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

2 లో..

హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త : జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



### అభివృద్ధి సంక్షేమానికి

# ఆర్థిక ఇబ్బందులు అడ్డు రావు..

## మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు

భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం గణపురం మండలం, చెల్పూర్ లో 5.50 కోట్లు కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు.



16వ పేజీలో...

### కార్టూన్ పోటీల్లో సత్యనారాయణకు

# జాతీయస్థాయి ప్రథమ బహుమతి



16లో...

- అధికార భాషా సంఘం అధ్యక్షుడు బుద్ధ ప్రసాద్ - చేతుల మీదుగా సత్కారం, బహుమతి స్వీకరణ







# జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ..



భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి..

పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు..

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు..

ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి..

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..

వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు

వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ

రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త.

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు.వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృథాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, ఇద్దరూ పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్లించకుండా చూడాలని అన్నారు.వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను ,31 లక్షల లబ్దిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్దిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఎంహెచ్ఓ అప్పయ్య, డి ఏ ఓ రవీందర్ సింగ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లి, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తుందని.,రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని, రైతుల కోసం రైతు బంధు.,సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతో ఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేసి రైతుల భాద్యతను తగ్గించామని పేర్కొన్నారు. మద్దులపల్లి లో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్ మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం మృతిచెందగా అనిల్ గౌడ్ పరామర్శించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ రవీందర్, నాయకులు తాటిపర్తి శోభారాణి, కర్ర భాస్కర్ రెడ్డి, ఒగరాల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, కడారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, పూసాల తిరుపతి, సింగసాని స్వామి విజయలక్ష్మి కృ, సత్తిరెడ్డి, చెట్ల కిషన్, ఇస్లావత్ రవి నాయక్, దీకొండ మహేందర్, కుంచె రాజేందర్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నా తెలంగాణ కోటి రతణాల వీణ

### – గలమెత్తిన దాశరథి శతజయంతి నేడు
### – శతజయంతి ఉత్సవాల సందడేది



చిన్నగూడూరు, జూలై 21,ప్రభాతవార్త : తెలంగాణ ప్రజల కన్నీరు అగ్నిధారగా మలచి నిజాం పాలన మీదకు ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి తెలుగు మాట వినిపిస్తేనే ఒంటిపై తేళ్ల పాకినట్లు విహరించిన నాటి నిజాంను ముక్కుసూటిగా 'ఓ నిజాం పిశాచమా' అన్ని దిక్కరించి 'ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని ఎదురించిన కవికి ఎన్ని గుండెలుండాలి.. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ చాటిన ప్రజాకవి దాశరథి జయంతి నేడు. అలాంటి తెలంగాణ యోధుడు ప్రముఖ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు పుట్టిన గడ్డ చిన్నగూడూరు దాశరథిని సజీవంగా కాకుండా తన విగ్రహాన్ని గ్రామస్థులు 30నవంబర్2008న తెలంగాణ యుద్దనౌక గద్దర్ చేతుల మీదుగా దాశరథి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

–దాశరథి జీవిత విశేషాలు:

దాశరథి కృష్ణమాచార్యులు 22జూలై1925న మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామంలో జన్మించారు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషన్, భోపాల్‌లో ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఏ చదివాడు. చిన్నతనంలోనే పద్యం అల్లడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆ పార్టీ వైఖరి నచ్చక పార్టీ నుండి బయటకు వచ్చి హైదరాబాద్ సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయునిగా, పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు. సాహిత్యంలో దాశరథి కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు వ్రాశారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాదమి బహుమతులు గెల్చుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజల్లను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేరుతో అనువదించాడు.

–నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం:

నిజాం పాలనలో రకరకాల హింసలను అనుభవిస్తున్న తెలంగాణను ఊపి చలించిపోయి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం దాశరథి పీడిత ప్రజల గొంతుకగా మారి నినదించాడు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాద్‌లోని ఇందూరు కోటలో ఆయనతో పాటు మరో 150మందిని ఖైదు చేసి అందులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నారు. పళ్ల తోముకోవడానికి బొగ్గు ఇవ్వగా దాంతో గోడలపై పద్యాలు వ్రాసి శిక్ష అనుభవించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977నుండి 1983వరకు పనిచేశారు. 1987నవంబర్ 5న ఉదయం కాలకృత్యాలకు వెళ్లి దాశరథి అక్కడే పడిపోయి శాశ్వతంగా కన్నుమూశాడు.

–దాశరథి శతజయంతికి ప్రభుత్వ ఏర్పాట్లు ఏవి:

అభ్యుదయ కవి సామ్రాట్ డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యను రాష్ట్ర సర్కార్ విస్మరించిందా..? సాహితీవేత్తల నుండి అవుననే సమాధానం వస్తుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో, సాహితి రంగంలో దాశరథి ప్రత్యేకత ఉంది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ', 'మా నిజాం రాజు జన్మజన్మల బూజు' అనే దాశరథి మాటలు నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. గత ప్రభుత్వం 2015నుండి దాశరథి సాహితి పురస్కారాన్ని అందిస్తుంది. ఈ శతజయంతి సంవత్సరాన్ని గొప్పగా జరుపుకోవాలని సాహితి ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.



–చిన్నగూడూరు మండలాన్ని దాశరథి మండలంగా ఏర్పాటు చేయాలి:

మహాకవి, యోధుడు, గొప్ప సాహితీవేత్త మా చిన్నగూడూరు గ్రామంలో జన్మించడం గొప్ప వరంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహాకవులలో గొప్ప కవి దాశరథి ఒకరు. అలాంటి కవి పోరాట ప్రతిమలను అలవర్చుకొని గ్రామస్తులం అందరం కలసి చిన్నగూడూరు మండలాన్ని ఏర్పాటు చేసుకున్నాం. చిన్నగూడూరు మండలాన్ని దాశరథి మండలంగా నామకరణం చేయాలని, దాశరథి గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

పత్తిపాక నరేష్

## ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో గులాబి జెండా ఎగరడం ఖాయం

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



మండలంలోని ఇటుకాలపల్లి ఎంపిటిసి పరిధి ఎనుగల్‌తండా కొండసముద్రం, తండాముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్ధానాలు నమ్మి ప్రజలు మోసపోయారని ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వపై వ్యతిరేకత స్పష్టంగా కనడుతుందన్నారు. మార్పు మార్పు అని నమ్మిన ప్రజలు యూరియా బస్తాల కోసం రోడ్లపై భారులు తీరడం కనబడుతుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చిన వందల కోట్ల పనులకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడిచిన స్వంతంగా ఒక్క మండలనికి కోటి రూపాయల నిధులు తేలేదన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నర్సంపేట ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు మనవేనని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, జాటోతు రవి, మాజీ సర్పంచ్ బానోతు రవి, బానోతు జై కిసాన్, బాపురావు, బోడ కిరణ్, దారవత్ వీరన్న, బానోతు రవి, పితావత్ కిషన్, బోడ భద్రు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న బీఎన్‌తండా వారియర్స్ సొసైటి

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



మండలంలోని భోజ్యానాయక్‌తండాలో మానవతా విలువలకు నిలయంగా, సేవా కార్యక్రమాల్లో ముందుంటూ బీఎన్‌తండా వారియర్స్ సొసైటి ఆదర్శంగా నిలస్తోంది. తండాలో ఎవరైనా కుటుంబ సభ్యుడిని కోల్పోతే వారి బాధను పంచుకుంటూ 10వేల ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ సొసైటి సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికీ తండాలో కుటుంబ సభ్యులను కోల్పోఇయన రెండు కుటుంబాలకు కూడా ఆర్థిక సాయం చేశారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు బాధిత కుటుంబానికి మానసిక స్థైర్యాన్ని అందించేందుకు సంఘీభావానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌తండా అధ్యక్షులు శంకర్, సిఐ సలహాదారుడు నాదం, సలహాదారుడు డా.వీరన్న, బాలు, శ్రీను, మంగులాల్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



అంబేద్కర్‌నగర్, గరీబ్‌బస్తీలకి మౌళిక సదుపాయాలు కల్పించాలని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిసెలు వేసుకొని ఐదు సంవత్సరాలుగా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ, చలికి తట్టుకొని, క్రిమీ కీటకాలు తట్టుకొని అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్న గరీబు వాసులను గుర్తించి వీరికి వెంటనే సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమార్పిఎస్, ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షులు అందె రవిమాదిగ, జలగం రమేష్, దామెర సుధాకర్, కందిక యాకయ్య, గూగుల్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో భారీ వర్షంతో జలమయమైన వీదులు

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



ఇంతకాలం నర్సంపేట డివిజన్‌లో భారీ వర్షం కురియక పోవడం వల్ల ఉక్కపోతతో అటు ప్రజలు పంటలు ఎండిపోతూ ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని వీదులన్ని జలమయమయ్యాయి. పట్టణంలోని 15వ వార్డు సోల్తి సారయ్య వీది, అదేవిధంగా 20వ వార్డుతో పాటు మాదన్నపేట రోడ్డు, పాఖాలరోడ్డు సెంటర్, జలమయమయ్యాయి. సైడు కాల్వలు అస్థవ్యస్థంగా ఉండటంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉంటే పదో వార్డులో నగర పంచాయతీ పక్కన ఉన్న గల్లీలో ఇండ్లలోని నీరు వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి పదో డివిజన్ ఇంచార్జి మోటం రవికుమార్, నగర పంచాయతీ సిబ్బందితో జెసిబి తెప్పించి నీటిని బయటకు పంపారు. ఈ ఖరీఫ్‌లో భారీ వర్షం ఇదే అయినందున రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నర్సంపేట నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరి బస్సులను ప్రారంభించిన డిపో మేనేజర్

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కాణిపాకం, వెల్లూరు గోడ్డెన్ టెంపుల్, అరుణాచలగిరి ప్రదర్శన, కాంచిపురం, తంజావూరు నుండి విజయవాడ ద్వారా నర్సంపేటకి ఐదు రోజుల టూర్ ప్యాకేజికి రెండు సూపర్ లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నర్సంపేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జర్ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషకరమని మిగతా నరర్సంపేట ప్రాంత ప్రయాణికులు కూడా బుక్కింగ్ చేసుకొని అవకాశం ఉందని ఈ టూర్ ప్యాకేజిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరెండెంట్ రంజిత్, డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, డిపో ఆఫీస్ స్టాఫ్ సూపర్ వైజర్లు, మెకానిక్ సిబ్బంది, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శవాణి విద్యాకేతన్ పాఠశాలలో బోనాల వేడుకలు

*దుగ్గొండి, జూలై 21, ప్రభాతవార్త*



ఆదర్శ వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఆశాడమాసం సందర్భంగా సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముస్తాబై బోనాలను తయారు చేసి తలపై ఎత్తుకొని పోతరాజుల నృత్యాలతో బ్యాండు మేళాలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవి, డైరెక్టర్ బత్తిని బిక్షపతి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి, చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు. ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాలన్నారు. బోనం ఎత్తుకొని ఆడంబరంగా ఆడపడుచులు ఉపవాసం ఉంటారు. భక్తితో భోనాన్ని సమర్పిస్తారు. పిల్లలు, పాపలు చల్లంగా ఉండాలని దేవున్ని వేడుకుంటారన్నారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ ఒకేషనల్‌లో ఘనంగా గోరింటాకు ఉత్సవం

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



పట్టణంలోని ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థినీలు పాల్గొని గోరింటాకు మొక్కకు పూజలు నిర్వహించి గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యడి సతన్‌కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గోరింటాకుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇది చర్మాన్ని చల్లబరుస్తుందని శరీరంలో అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంతో పాటు శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుందని సాంప్రదాయం ప్రకారం ఆశాడ మాసంలో దీనిని మహిళలు శుభకార్యాలకు గోరింటాకు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష గోరింటాకు చరిత్రలో ఉన్న ప్రాముఖ్యతను మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ, కళాశాల లోక్చరర్స్ జాటోతు సునీత, షారోస్, వరంగంటి శ్వేత, పాలడుగుల సంతోష్, లయన్, ప్రీవ్, బానోతు వెంకటేశ్వర్లు, నునావత్ రమేష్, శాతరాసి కుమార్, బాదావత్ దేవ్‌సింగ్, వరంగల్ సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ కుటుంబానికి పరామర్శ

*నెక్కొండ, జూలై 21, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని పావని ఫోటో స్టూడియో సీనియర్ ఫోటో గ్రాఫర్ తాటిపాముల వెంకటేశ్వర్లు కుమారుడు విష్ణవర్ధన్ ఇటీవల మృతిచెందగా నెక్కొండ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ పరామర్శలో కూడికాల రఘువీర్, పసునూరి సూర్యనారాయణ, మండల కమిటీ మెంబర్స్ ఉపాధ్యక్షులు ఏకాంబ్రం, కార్యదర్శి దేవేందర్, కోశాధికారి వినోద్, సంఘ సభ్యులు రత్నం, సారంగపాణి, యాకయ్య, అశోక్, మధు, శేఖర్, సతీష్, సుమన్, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పెల్లి


*దుగ్గొండి, జూలై 21, ప్రభాతవార్త*

మండలంలోని బందపల్లి గ్రామానికి చెందిన బుస్కారి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కుమారుడు వెంకటరావును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఎలా మృతిచెందారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన యక్యాటి ప్రతాప్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లం శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపిటిసిలు మామునూరి సుమన్, వడ్డెపెల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ సంకెల్ల సునిత రవి, నాయకులు నగబోయిన శ్రీనివాస్, నగనబోయిన రవి, నగనబోయిన కట్టయ్య, మండల యూత్ అధ్యక్షులు నగనబోయిన తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రంధాలయ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ మహిళ నాయకురాళ్లు

కాటారం, జూలై 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా సోమవారం కోట రాజబాబు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు శాలువాలతో ఘనంగా సన్మానింపజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఆంగోత్ సుగుణ, కొండ రాజమ్మ, మాజీ ఎంపీటీసీ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అయిత శకుంతల, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహాముత్తారం, జూలై 21, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామములో సుదాటి శ్రీనివాసరావు అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి లు పరామర్శించి రూ. 10,000/ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ వావిల్ల పాపయ్య, ఠాకూర్ రవి, కొండల్ రెడ్డి, పూల్ సింగ్ ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా శశిధర్ రావు

కాటారం, జూలై 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా వాల శశిధరరావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారంలో జరిగిన కార్యక్రమంలో మలహార్ రావు మండలం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శశిధర్ రావును జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల పరిశీలకులు కొట్టి శ్రీశైలం తెలిపారు. పాఠశాలల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని శశిధర్ రావు అన్నారు. త్వరలో జిల్లా పూర్తిస్థాయి కమిటీ నియమిస్తామని ఆయన సందర్భంగా తెలిపారు.

## ట్రస్మా జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా వీరమనేని సంపత్ రావు

### ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు

కాటారం, జూలై 21, ప్రభాతవార్త




ట్రస్మా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఎన్నికలు సోమవారం కాటారం మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో జరిగాయి. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా వీరమనేని సంపత్ రావు, ఉపాధ్యక్షురాలుగా బోడేటి మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్యదర్శిగా కుదుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కాగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వీరమనేని సంపత్ రావు అంచలంచెలుగా



ఎదుగుతూ మొదటిసారి కాటారం ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శిగా, కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులుగా మూడు సార్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా ట్రస్మా లో పదవులు పొందారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ నడిపెల్లి వెంకటేశ్వరరావు, ట్రస్మా రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆడెపు శ్యాం, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు ముక్కెర రవీందర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్ల రవి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అబ్బో కేశవరెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు దానియల్ రాజు, వివేకానంద పాఠశాల రెస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, జిల్లా పరిధిలోని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు..

మహాముత్తారం, జూలై 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కోట రాజబాపుని సోమవారం జిల్లా గ్రంధాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్, మహిళా మండల అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఒలపు శంకరయ్య, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, సీనియర్ నాయకులు నూకల రవి, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, గుంపుల వెంకటేష్, కొండ గొర్ల అశోక్, గుండాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన ముస్లిం నాయకులు

మహాదేవపూర్, జూలై 21, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కోటరాజబాబు ను ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉప అధ్యక్షులు ఎమ్ డి అమీన్.మహాదేవపూర్ మండల ఉప అధ్యక్షులు అహ్మద్ ఖాన్, కార్యదర్శి ఖమర్ పాషా, శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలం నుండి అంచలంచెలుగా ఎదుగుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు వారు పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు వారి నియమానికి కృషిచేసిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన డిఎస్పి సూర్యనారాయణ

పలిమెల, జూలై 21, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మారుమూల మండలం అయినటువంటి పలిమెల పోలీస్ స్టేషన్ ఆవరణలో మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావుతో కలిసి కాటారం డిఎస్పి సూర్యనారాయణ మొక్కలు నాటారు. మొక్కలు నాటి 2025 వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై జె.రమేష్, ఆర్ఎస్సై వినోద్, సివిల్, టిజీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

నెక్కొండ, జూలై 21, ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌లు అన్నారు. సోమవారం అలంకానిపేట వెంకటాపురం బొల్లికొండ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిరుపేదలకు అందేలా కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు లావుడ్య తిరుమల్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన మెదడువెన్నుపాము శస్త్రచికిత్స విజయవంతం



ప్రభాతవార్త సుబేదారి:..

వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరో సర్జన్ డా. టి. సంజయ్ నేతృత్వంలో ఒక అరుదైన మరియు క్లిష్టమైన మెదడువెన్నుపాము శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సను వరంగల్‌లోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరపడం విశేషం. 71 సంవత్సరాల నాగయ్య అనే రోగికి బీపీ, అస్తమా వంటి అనారోగ్యాలు ఉన్నప్పటికీ, మెదడు మరియు వెన్నుపాము కలిసే ప్రాంతమైన సెర్వికో మెడుల్లరీ జంక్షన్ వద్ద ఒక గడ్డ (కణితి) ఏర్పడింది. పేషెంట్ మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చి అవసరమైన పరీక్షల అనంతరం జూలై 15న శస్త్రచికిత్స చేశారు. ఈ ప్రాంతంలో గడ్డ ఏర్పడితే శ్వాసనాళాలు, చేతులుకాళ్లకు వెళ్లే నరాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. శస్త్రచికిత్స సమయంలో నరాలపై ఒత్తిడి వస్తే, శ్వాస తీసుకోవడం ఆగిపోవచ్చు, చేతులుకాళ్లు నిశ్చలమవుతాయి. అందువల్ల దీన్ని అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సగా పరిగణిస్తారు. ఈ శస్త్రచికిత్సను హైఎండ్ మైక్రోస్కోప్, హైస్పీడ్ డ్రిల్, మరియు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ వంటివి ఉపయోగించి, పూర్తిగా మత్తు ఇవ్వకుండా, ఆపరేషన్ సమయంలోనే చేయి కాలు కదలికలను గమనిస్తూ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ పూర్తిగా కోలుకొని చేతులు, కాళ్లలో స్పర్శ పొందారు. ప్రస్తుతం స్వతంత్రంగా నడవడం, తన పనులు చేసుకోవడం వంటి సామర్థ్యాలను తిరిగి పొందారు. ఈ శస్త్రచికిత్సలో డా. టి. సంజయ్ (న్యూరో సర్జన్), డా. వాసు ప్రకాష్ (అనస్థీషియా నిపుణులు), డా. లక్ష్మీ & దీపక్ నాగులు (క్రిటికల్ కేర్ నిపుణులు) డా. ఉన్నైస్ (అసిస్టెంట్ న్యూరో సర్జన్) భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ నమ్రత పాల్గొన్నారు.

## వరంగల్ రీజినల్ మేనేజర్ పై దాడిని ఖండించిన ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

జులై 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:శనివారం రోజున ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను చాంబర్లో కొందరు వ్యక్తులు ప్రవేశించి దాడికి యత్నించడం దురదృష్టకరమని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గూడెల్లి దేవేందర్, కొత్త నాగయ్య లు ఒక ప్రకటనలో ఖండించారు. రీజినల్ మేనేజర్ ప్రతి కార్మికుని సమస్యను ఎటువంటి భేదాభిప్రాయం లేకుండా పరిశీలించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ అందరికీ న్యాయం చేయుచున్న సందర్భంలో ఈ ఘటన జరగటం చాలా విచారకరమని అన్నారు. సోమవారం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ సమావేశంలో సభ్యులందరూ ముక్తకంఠంతో రీజినల్ మేనేజర్ పై జరిగిన సంఘటనను ఖండించారని అన్నారు. రీజియన్ లో ఎస్సీ ఎస్టీ కార్మికులు తమ సమస్యలను అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని, ఎవరు కూడా సమస్యల పట్ల బయట వ్యక్తులను కలవకూడదని అన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి ఉంటుందని, కావున మేము ఎల్లవేళలా కార్మిక సమస్యలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపినారు. ఈ సమావేశం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఇంకా ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గూడెల్లి దేవేందర్, కొత్త నాగయ్య, జోనల్ కమిటీ ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ లకావత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీతారాం నాయక్, జోనల్ సంయుక్త కార్యదర్శి జే సంపత్, రీజినల్ సహాయ కార్యదర్శి పి. రాములు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యే గా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది**

**రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని**





జూలై 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో కాలిస్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పేదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పై దాడిని ఖండించిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్

జూలై 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ పై శనివారం రీజనల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్టిసి కి సంబంధంలేని బయట వ్యక్తులు దాడి చేసి దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామని ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్యలు ఒక ప్రకటనలో ఖండించారు. ఇటువంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్య లు పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.





## పింగిళి కళాశాలలో జూలై 24న అతిథి అధ్యాపకుల ఎంపిక

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 21:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళ (డిగ్రీ మరియు పీజీ) కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు 202526 విద్యా సంవత్సరంనకు గాను వివిధ సబ్జెక్టులలో జూలై 24. గురువారం రోజున ఉ. 11.00 గంటలకు అతిథి ఆధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమోళి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఖాళీల వివరాలు : బయోటెక్నాలజీలో 1, స్టాటిస్టిక్స్ లో 1. అప్లైడ్ న్యూట్రిషన్లో 1, బిసిఏ లో 1 కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ లో(2), డాటా సైన్స్ లో 1, ఇంగ్లీష్ లో 1, మాథ మాటిక్స్ లో 1 బిబిఏ రిటైల్ లో 1, మరియు మైక్రో బయాలజీ లోగల 1 ఈ ఖాళీలకు ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత జీరాక్స్ సర్టిఫికెట్లతో అప్లికేషన్ లేదా బయోడేటా ను జూలై 23 వ తేది లోగా అప్లై చేసుకో వలసిందని సూచించారు.

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పై దాడిని ఖండించిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్

జూలై 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ పై శనివారం రీజనల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్టిసి కి సంబంధంలేని బయట వ్యక్తులు దాడి చేసి దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామని ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్యలు ఒక ప్రకటనలో ఖండించారు. ఇటువంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్య లు పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.

## శాయంపేట జంక్షన్ లో సెంటర్ లైటింగ్ సిస్టమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఓర్పు, అంకితభావంతో శ్రమిస్తున్న శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు గార్లతో కలసి 31వ డివిజన్ శాయంపేట హంటర్ రోడ్ లో నూతనంగా రూ. 50 లక్షలతో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ సిస్టమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ:అర్థరాత్రి తర్వాత కూడా రహదారులపై సురక్షి తంగా సాగిపోవడం, చోరీలు, అపరిచితుల ముట్టడులు లాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయడం కోసం సెంటర్ లైటింగ్ వ్యవస్థ ఎంతో అవసరం. నేడు హంటర్ రోడ్ లో దీపాల వెలుగుతో ప్రజల నడక బాట మళ్ళీ వెలుగులోకి రానుంది అని అన్నారు. అనంతరం జన్మదినం రోజున ప్రకృతిని పచ్చదనంతో పెంపొందించాలనే సంకల్పంతో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కాలనీ వాసులు అధికారులు పాల్గొన్నారు.

## సీతక్కపై ఆరోపణలు అర్థరహితం. చెట్టుపల్లి.

*మంగపేట జూలై 21, ప్రభాత వార్త.*

ములుగు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీకి వచ్చే జనాదరణను చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్క పై విమర్శలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గత 10 సంవత్సరాలుగా బి.ఆర్.యస్ ప్రభుత్వంలో నిరక్ష్యం చేయబడ్డ ములుగు నియోజకవర్గం, ములుగు జిల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీతక్కకి ప్రజల్లో వున్న జనాదరణ చూసి ఓర్వలేకనే బీ.ఆర్.ఎస్ నేతలు అనుబంధ పత్రికలు, యూ ట్యూబ్ చానళ్లు తొలి ఆదివాసి గిరిజన మహిళా మంత్రి సీతక్క విమర్శలు, ట్రోల్స్ చేస్తున్నారనీ వెంకటేశ్వర్లు తెలియజేశారు, అంతే కాకుండా బి.ఆర్.యస్ పార్టీ అధికారంలో వచ్చిన 9 సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎన్నికల ముందు హడావిడిగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయకుండా నిరక్ష్యం చేశారు వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ వహించి బడ్జెట్ అనుమతులు తీసుకువచ్చి, పనులు పూర్తి చేస్తుంటే ఓర్వలేక మాజీ మంత్రులు, బి.ఆర్.ఎస్ నేతలు ప్రగల్భాలు



పలుకుతున్నారన్నారు ములుగు జిల్లాలో జరిగిన మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మహిళల్లో ఒకరి చెయ్యి తగిలి కూరగాయలతో పేర్చిన బతుకమ్మ భోణం యాదృచ్ఛికంగా పడిపోవడాన్ని కూడా రాజకీయంతో రాద్ధాంతం చేసి ఆపచారం జరిగింది, పాపం ఊరికే పోదు అనీ ట్రోల్స్ చేసే మీ కుటుంబం లోని ఆడబిడ్డలు ఈదే విధంగా బతుకమ్మ బోణాన్ని జారవిడ్చుకుంటే ఇలాగే విమర్శిస్తారా, వారికి కూడా ఆపచారం జరిగినట్టేనా పాపం తగిలినట్టేనా కేటీఆర్, బి.ఆర్.యస్ నాయకుల బలుపు మాటలతో ఆదివాసి గిరిజన బిడ్డని గౌరవించకుండా ట్రోల్స్ చేస్తాం, విమర్శిస్తాం అంటే మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో తిరగనివ్వకుండా చేస్తాం. గౌరవ శీతక్క, డి.సి.సి అధ్యక్షులు అశోక్ అన్న గారి ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో మా కార్యకర్తలను గెలిపించుకొని మీకు తగిన గుణపాఠం తెలియజేస్తామని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మహిళా నాయకుల పట్ల గౌరవ మర్యాదలతో మెదలాలని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.

**యువజన నాయకులు సూర్య.**



**మంగపేట జూలై21, ప్రభాత వార్త.** సోమవారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ అమ్మ మద్దెల లక్ష్మి గత మూడు రోజుల నుండి తీవ్రమైన జ్వరం తో బాధపడుతూ ఆదివారం రాత్రి స్వర్గస్థులు అవ్వగా సోమవారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమం లో పాల్గొని మృతి దేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరీ అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య హాజరయ్యారు, అదే విధంగా బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి గత కొద్దీ కాలం నుండి జ్వరం తో బాధపడుతూ ఉండగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు .అదేవిధంగా అదే గ్రామానికి చెందిన చీమల రామనాథం గారి అమ్మ దశ దిన కర్మ లకు హాజరై రూపాయలు 5000 ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమం లోజిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల,గ్రామ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన యువ నేత సూర్య.

*మంగపేట జూలై21, ప్రభాత వార్త.*



సోమవారం మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చి పులుసు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలకి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తనయుడు కుంజా సూర్య ముఖ్యఅతిథిగా హాజరై సాంబశివరెడ్డిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ సాంబశివరెడ్డి జన్మదినం సందర్భంగా దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భవిష్యత్తులో సాంబశివరెడ్డి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం సూర్య సాంబశివరెడ్డిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్ పచ్చిపులుసు నరేష్ పొనుగోటి చందర్రావు పటేల్ సాయి పాడీ హేమంత్ రెడ్డి లక్కీ ప్రశాంత్ తడికల వినయ్ తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



పసర 163 జాతీయ రహదారి అనుమానాస్పద స్థితిలో గుండ్ల వాగు లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం జరిగింది. గుండ్ల వాగులో వ్యక్తి మృతి తేలియాడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపారు. దాంతో స్థానిక ఎస్ ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్నివెలికి తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం ములుగు తరలించారు. స్థానిక ఎస్సై వివరాలు తెలిపిన ప్రకారం వరంగల్ జిల్లా ఎనమముల గ్రామానికి చెందిన ఈసంపల్లి మణికుమార్ (26) ఎలక్ట్రిషియన్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, గత గురువారం ఉదయం ఆయన తండ్రి స్వామి తో పనీ చేయకుండా తిరుగుతున్నావని అని మందలించగా, ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని. ఇంట్లోంచి స్నేహితుడి ఫంక్షన్‌కు వెళతానని చెప్పి వెళ్లిన మణికుమార్ తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్ ఐ అన్నారు. శనివారం రోజున తన చెల్లెలు రాణికి ఫోన్ చేసి, "నాకు బ్రతకాలని లేదని, నేను చనిపోతున్నా, అందరూ మంచిగా ఉండండి" అని చెప్పి, కుటుంబసభ్యులు, స్నేహితులకు కూడా అదే సందేశం చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారని, కుటుంబ సభ్యులు మాణికుమార్ ఆచూకీ కోసం వెతుకుతూ ఉండగా సోమవారం ఉదయం పసర శివారు వద్ద గల గుండ్ల వాగులో గుర్తుతెలియని శవాన్ని చూసి గ్రామ ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు అక్కడికి వచ్చి మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు శవాన్ని చూసి అది తమ కుమారుడు మణికుమారేనని గుర్తించారు. పోస్టుమార్టం అనంతరంపసర ఎస్ ఐ మృతదేహాన్ని కుటుంబసభ్యులకి అప్పగించామని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో బూత్ అధ్యక్షుడైన దాసరి రాజు తండ్రి దాసరి మొగిలి ఇటీవలే మృతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాకర్, మండల నాయకులు రాజ్ కుమార్, శ్రీధర్, గిరిబాబు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## గిరిజన ఉపాధ్యాయుడి ప్రతిభకు పట్టం

**"గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్" అవార్డుకి ఎంపికైన పర్శిక. నాగేశ్వరరావు.**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** సరిఅయిన అవకాశం, తమలో ప్రతిభను ప్రదర్శించే అవకాశం రావాలేకానీ మన్యంలో మట్టిలో మాణిక్యాలకు కొదవలేదు. అతి సాధారణ పరిస్థితులలో ఉండి కూడా అసాధారణ ప్రతిభను కనబరిచే బహుముఖ ప్రజ్ఞావంతులకు మన్యం పుట్టినిల్లుగా వెలుగొందుతోంది. ఇండియన్ ఆర్మీ ఇటీవల పాకిస్తాన్ ముష్కర మూకలపై చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" అనే అంశంపై నిర్వహించబడిన చిత్రలేఖన పోటీల్లో ఎదిర గ్రామానికి చెందిన పర్శిక. నాగేశ్వరరావు ఎంపిక పట్ల ఆదివాసిలు వెంకటాపురం మండలంలో సంబరాల్లో మునిగారు. విషయం పూర్వపరాలలోకి వెళితే... వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పర్శిక నాగేశ్వరావుకి రాజమండ్రికి చెందిన "క్రియేటివ్ ఆర్ట్స్" ఆధ్వర్యంలో నిర్వహించబడిన "జాతీయస్థాయి చిత్రలేఖన పోటీ"ల్లో "గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్" అవార్డు వరించింది. ఈ మేరకు పర్శిక నాగేశ్వర రావు కి క్రియేటివ్ ఆర్ట్స్ అధినేత అంజి అకొండి నుంచి సమాచారం అందింది. ఈ పోటీల్లో మన ప్రభుత్వం ఇటీవల పాకిస్తాన్ టెర్రరిస్ట్ పై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అనే అంశంపై నిర్వహించబడిందని వారు తెలిపారు. ఈ అవార్డు వచ్చే నెల ఆగస్టులో ప్రధానం చేయనున్నట్లు అంజి అకొండి తెలియజేశారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ ఆన్లైన్ పోటీల్లో సుమారు 15 రాష్ట్రాల నుండి 300 మంది ఆర్టిస్టులు పాల్గొన్నగా పర్శిక .నాగేశ్వరరావుకి ఈ అవార్డు దక్కడంపై గ్రామస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయ వర్గాల నుండి, పలు ప్రజా సంఘాల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## మండలంలో మంత్రి సీతక్క పర్యటన విజయవంతం చేయండి

**నేడు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బహిరంగ సభ,**
**లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ,**
**కాంగ్రెస్ మండల పార్టీ ప్రెసిడెంట్ బొల్లు దేవేందర్ ముదిరాజ్,**



**మేడారం ప్రభాతవార్త (జూలై 21)** నేడు ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి లో మంత్రిసీతక్క, మార్కెట్ కమిటిచైర్మెన్ రేగకళ్యాణి పర్యటన ఉంది. విజయవంతం చేయాలని కాంగ్రేసు మండలపార్టీ ప్రసిడెంట్ బొల్లు దేవెందర్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతు ఏజెన్సీ గ్రామాలలోని లబ్దిదారులు కొత్త రేషన్ కార్టులకు దరఖాస్తుచేసుకున్నారు. వాల్లందరికి రేషన్ కార్డులు వచ్చాయని, లబ్దిదారులందరు మండల కేంద్రానికి తరలిరావాలని కోరారు అన్నిగ్రామాల నుంచి తరలివస్తె శిశిసంక్షే ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మార్కెట్ కమిటి చైర్మెన్ లచేత పంపిణి చేస్తారన్నారు. ఈకార్యక్రమానికి కాంగ్రేసుపార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిదులు, మహిళలు, యూత్ కాంగ్రేసు నాయకులు, గ్రామకమిటి నేతలు, నాయకులు, శ్రయేభిలాసులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో హజరయి విజయవంతం చేయాలని కోరారు.

## ఎ ఐ సీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు బీసీ నేతల వినతి

**నిడమనూరు ప్రభాతవార్త జులై 21** హాలియా పట్టణానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుపులేటి సైదయ్య నాయుడు, పున్న కైలాస్ నేత మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.

# తెవ్యకాసం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి



**చిట్యాల రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కూలీలకు పిలుపునిచ్చారు. ఈ నెల 23, 24 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఈ సమావేశాలు జరగనున్నాయని వెల్లడించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. ఈ పథకంలో పనిచేసే కూలీల ఫోటోలు రెండుసార్లు తీసి ఆన్లైన్‌లో పంపితేనే జీతాలు విడుదల చేస్తామన్న విధానం దారుణమన్నారు. పల్లెల్లో నెట్‌వర్క్ సదుపాయాలు సరిగా లేని పరిస్థితుల్లో ఇది కూలీలను వేధించే చర్యగా పేర్కొన్నారు. పని చేసిన వారికి వారం వారం వేతనం చెల్లించాలన్న చట్టాన్ని బలహీనపరుస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కోత విధిస్తూ కొత్త జీవోలు తీసుకురావడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని 71 కేంద్రాల్లో లక్ష మందికిపైగా పేదలు గుడిసెల్లో నివసిస్తున్నారని, వారికి స్థలాలు కేటాయించి ఇళ్ల మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి రోజుకి రూ.800కుపైగా కూలి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 1936లో ఏర్పడిన ఈకార్మిక సంఘం గ్రామీణ శ్రామికుల శోషణకు వ్యతి రేకంగా ఎన్నో పోరాటాలు చేసి, వేలాది ఎకరాల భూమిని, భూమిలేని పేదలకు పంచిందని, ఇళ్లు, ఇంటి స్థలాలు, సంక్షేమ పథకాల అమలులో కూడా నిరంతరం పోరాడుతుందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కార్పొరేట్ వ్యవ సాయం, యాంత్రీకరణ విధానాలతో వ్యవసాయ రంగం దెబ్బతినిపోతోందని, ఉపాధి అవకాశాలు తగ్గి కూలీలు పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా ఉపాధి హామీ చట్టాన్ని క్షీణింపజేస్తూ, బడ్జెట్ నిధులను తగ్గిస్తూ, కొత్త జీవోలు జారీ చేస్తోందని ఆరోపించారు. దీనివల్ల పేదలకు ఆదాయం, ఆహార భద్రత అస్తవ్యస్తమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో భూమి, కూలీ, విద్య, వైద్యం, ఉపాధి సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొం దించేందుకు బీబీనగర్‌లో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంక ట్రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈసమావేశాలకు నాయకులు, రైతులు ప్రతి ఒక్కరు సకాలంలో హాజరుకావాలని సోమవారం ఆయన ఓ ప్రకటనలో కోరారు.

## బంకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలని బి ఆర్ ఎస్ వి

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21



నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్ల కు తరలించుకు పోతున్న విషయాన్ని విద్యార్థులకు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ కరపత్రలు పంపిని చేసి విద్యార్దులను చైతన్య పరిచారు..ఈ సందర్భంగా బొమ్మర బోయినా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు, రేవంతుల చీకటి ఒప్పందా లకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్దులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖయమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరా టానికి సిద్ధం అవ్వాలని విద్యార్దులకు పిలుపుని ఇచ్చారు..ఈ కార్య క్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి గాదె శివ కుమార్, ఎం జి యు నాయకులు వాడేపల్లి నవీన్, విజయకుమార్, హర్షిత్,మహేష్, రవీందర్, సుదీర్,శంకర్,స్వప్న, స్వాతి,రాధిక,దివ్య, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమం రోడ్డును తొలగివేత..

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21



నార్కెట్పల్లి మండలంలోని ఏపీ లింగోటం మరియు ఎం మేడవెల్లి గ్రామంలో గల పెద్ద చెరువులో స్పెక్ట్రా వెంచర్ లో మధ్యలో గల ప్రభుత్వ భూమి అయినా సర్వేనెంబర్ 122 లో ఏం మేడవెల్లి గ్రామంలో ఆక్రమానికి గురి అయిన రోడ్డును తొలగించడం జరిగినది. ఇట్టి పెద్ద చెరువులో ఎఫ్ టి ఎల్ పరిధిలో గల ఎంక్రోచ్మెంట్స్ ని కూడా తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలోపాల్గొన్న అధికారులు వై అశోక్ రెడ్డి ఆర్డీవో, పిచ్చయ్య డి. ఈ , ఎల్ ఎల్ వెంకటేశ్వర్ రావ్ తహసిల్దార్, తరుణ్ ఆర్ ఐ, శ్రీనివాస్ సర్వేయర్, నవీన్, రమ, ప్రియా, రాజశేఖర్ ఏ ఈ ఈ ఎస్. యాదగిరి ఏఎస్ఐ. పాల్గొన్నారు.

## మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన యుగంధర్ రెడ్డి కి ఘన సన్మానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21

నార్కెట్పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షులుగా సామ యుగంధర్ రెడ్డి. కమిటీ సభ్యులు. మూడోసారి ఎన్నికైన. సందర్భంగా నార్కట్పల్లి మాజీ జడ్పిటిసి. దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు.



ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి పోలా గోని నరేష్. సహాయక కార్యదర్శి ఏకూరి చిరంజీవి. కోశాధికారి పైళ్ల నర్సిరెడ్డి. కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య. మాట్లాడుతూ. యువత ప్రభుత్వం ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంతంగా లారీలు కొని వ్యాపారం చేయడం లారీలు నడపడం ఎంతో అభివృద్ధి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీల యజమానులు డ్రైవర్లు. నార్కెట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడబోయిన రాంబాబు యాదవ్. జక్కలి సతీష్. ముక్కెర మహేష్ కుమార్. మేడ బోయిన సాయికుమార్. కొమ్మనబోయిన రాజు యాదవ్. దూదిమెట్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాసం గోరింటాకు వేడుక

చిట్యాల, జూలై 21, ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని స్థానిక కనకదుర్గ దేవాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. యువతులు, మహిళలు గోరింటాకును అలంకరించుకున్నారు. ఈ కార్య క్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి, జగిని బిక్షం రెడ్డి, సోమిరెడ్డి శంకర్రెడ్డి, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏటూరునాగారం వార్త

## గౌరారం ప్రాజెక్టు పనులు గాలికొదిలెను..?

నిదులు మంజూరైన ముందుకు రాని కంట్రాక్టర్లు,
వర్షాలు లేకపోతె భూములు సాగు లేనట్లే,
ఎన్నోకుటుంబాలు కరువుతో నకనకలాడటమె,
వందలాది ఎకరాల భూములు బీల్లుగ మారడమే,



**మేడారం ప్రభాతవార్త జూలై 21** ఈసారివర్షాలు కురవకపోతె వ్యవసాయ పంటలపై ఆదారపడిన ప్రజలు అలమటించ వలసిందే అన్నట్లుగా ఉందంటున్నారు. నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరారం వాగుపై ప్రాజెక్టుపనులను అధికారులు గాలికివదిలేసినట్లుగా ఉంది. ఈసారి మార్చి ఏఫ్రిల్ నెలలో వాగుపై ప్రాజెక్టు నిర్మించాలని రైతులు మంత్రిదృష్టికి తెచ్చారు. నిదులనుకూడా మంజూరిచేయించారు. టెండర్లు పిలవడంలో ఎం ఐ అధికారులు నిర్లక్షం చేశారు ఆలస్యంగా టెండర్లు వేయడంతో ఎవరొకరు ముందుకు వచ్చి పనులుచేద్దామని చూశారు. పనులు చేసెరోజున అటవీశాఖ రేంజర్ పనులను ఆపివేశారు. ఈవిషయం మంత్రిదృష్టికి పోయింది చివాట్లుపెట్టడంతో అనుమతులు ఇచ్చారు. ఈలోగా కూలీలు లబించలేదు. కాంట్రాక్టర్ పనులుచేయనని తప్పించుకున్నారు. ఎవరిని అధికారులు అడిగినా ముందుకురాలేదు. ఈలోగ వర్షాకాలంవచ్చింది. పనులకు ఆటంకం ఏర్పడి ఆగిపోయాయి. ..వందలాది ఎకరాలుబీల్లేనా? ఖీ గౌరారంవాగునీళ్లువృధాగా పోతున్నాయి, ప్రాజెక్టునిర్మిస్తె నీళ్లునిల్వ అయెది.కాని, భూములకు సాగునీళ్లు అందేటివి. నీళ్లన్నివృధాగ పోతున్నాయి నర్సాపురం పంబాపురం గ్రామాల్లో భూములు సాగులేక వ్యవసాయం కుంటుపడేవిధంగా ఉందంటున్నారు వందలాది ఎకరాలు ఈవాగుకిందనె ఆదారపడి రైతులు ఉన్నారు. వర్షాలుకురిస్తె పంటలు పండినట్లు, లేకపోతె ఎండిపాతాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు పంటలుసాగులేకపోతె మొక్కజొన్నలే వేయవలసి వస్తుంది అంటున్నారు. ఎన్నొకుటుంబాలు నిరాశ్రయులు కావలసి వస్తుంది..ఇప్పటికే గౌరారం వాగునీళ్లతో గిరిజన రైతులు నాట్లుప్రారంబించి పనుల్లో తీరిక లేకుండా ఉండేది. వాగునీళ్లపారకం లేకరైతులు దిగాలు పోతున్నారు. నర్సాపురం, పంబారం, కాటాపురం, దామెరవాయి గ్రామాలలో సైతం ఈవాగునీళ్లతో పంటలుసాగవుతున్నాయి..ప్రభుత్వలక్షాన్ని నీరుగార్చిన అధికారులు,,!!!!!!!!!!!!గౌరారంవాగుపై ప్రాజెక్టు అవుతుందని కళలు కన్నారు. ఆలక్షంనెరవేరకుండా అధికారులే నీరుగార్చినారనె ఆరోపనలు వస్తున్నాయి. ప్రభుత్వం నిదులనుకూడ మంజురిచేసింది సకాలంలో టెండర్లుపిలవలేదు, అటవీశాఖ రేంజర్ మూలంగ పనులు ఆగిపోయి 2 నేలలు గడిచింది మే లొ అనుమతులు వచ్చాయి, అధికూడ ఎం ఐ అధికారులు, కాంట్రాక్టర్ వెల్లి ,కలెక్టర్ కు పిటీషన్, డి ఎఫ్ ఓ కు పిటీషన్ ఇస్తె కలెక్టర్ దృష్టికి వెల్లింది సమస్య మంత్రిసీతక్క కు తెలిసి అనుమతులు ఇచ్చారు ఈలోగా పుణ్యకాలం కాస్తపుటుక్కుమంది కాంట్రాక్టర్ కు కూలీలు, మేస్త్రీలు లభించక వెల్లిపోయాడు.



# భారీ వర్షాలపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలి**

**- నూతన రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**

**- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భారీ వర్షాలపట్ల ఏప్రమాదం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే నూతన రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39సెంటీ మీటర్ల భారీవర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్‌లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదలశాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదలపై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. సోమవారం వరకు మన రాష్ట్రంలో దాదాపు 20శాతంలోటు వర్షపాతం నమోదైందని, గత 3రోజులుగా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరాబాద్ ఆధ్వర్యంలో 150బృందాలను సిద్ధం చేశామన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగుపాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరునిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్‌లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మేవారిపై పీడీయాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, 2 పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7లక్షల రేషన్ కార్డులను, 31లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96లక్షల 96వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25నుంచి ఆగస్టు 10వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒకచోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను తూ.చ. తప్పకుండ జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు పాటించాలన్నారు. జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్‌లకు రెవిన్యూ, పోలీస్ అధికారులను నియమించే విధంగా వివరాలు ఇవ్వాలిసిందిగా వ్యవసాయ అధికారికి తెలిపారు రేషన్ కార్డులు ఇంకా ఎన్ని పంపిణి చేయాలిసి ఉన్న వివరాలను ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు తెలిపారు. ఇరిగేషన్ కి సంబందించి చెరువుల నీటి నిల్వల వివరాలను రోజువారీగా సమర్పించాలన్నారు. వర్షాలకు సంబందించి ఆర్డీవో, తహసీల్దార్‌లు అప్రమత్తంగా ఉండి రోడ్ డ్యామేజ్ జరగకుండా కాలువలు తెగకుండా వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. ఈ వీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓలు, అగ్రికల్చర్, సివిల్ సప్లై, ఇరిగేషన్, వైద్యఆరోగ్య శాఖ తదితర శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**– ముఖ్యమంత్రి ఆదేశాలు తప్పకుండా అధికారులు పాటించాలి..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

సీఎం రేవంత్‌రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను తూ చ తప్పకుండ జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు పాటించాలన్నారు. జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్ లకు రెవిన్యూ, పోలీస్ అధికారులను నియమించే విధంగా వివరాలు ఇవ్వాలిసిందిగా వ్యవసాయ అధికారికి తెలిపారు. రేషన్‌కార్డులు ఇంకాఎన్ని పంపిణి చేయాలిసి ఉన్న వివరాలను ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు తెలిపారు. ఇరిగేషన్‌కి సంబందించి చెరువుల నీటి నిల్వల వివరాలను రోజువారీగా సమర్పించాలన్నారు. వర్షాలకు సంబందించి ఆర్డీవో, తహసీల్దార్‌లు అప్రమత్తంగా ఉండి రోడ్ డ్యామేజ్ జరగకుండా, కాలువలు తెగకుండా, వరదలవల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు.

# శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కొత్తపల్లి గోరి నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రులు**



*రేగొండ జూలై 21 ప్రభాతవార్త :*

శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనంలో పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రులు పీఎస్ నూతన భవనంలో నూతన శ్రీ దివ్యను, కుర్చీలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సోమవారం నుంచి కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఏ సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాకాటూరం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి

**పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు**

**ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి**

**నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

*వరంగల్ బ్యూరో ప్రభాతవార్త*

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రంలో ని అన్ని అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం ప్రస్తుతం రాష్ట్రంలో




భారీ వర్షాలు కురుస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షి ంచాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షి ంచాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, ఇద్దరూ పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారుఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియో గిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు.

**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ** :రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను ,31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ వీడియో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ్మ జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, డి ఏ ఓ అనురాధ, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ మొదటిగేట్ వద్ద యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలువల కార్తీక్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి 58వ జన్మదిన వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలువల కార్తీక్ మాట్లాడుతూ రాజేంద్ర అన్న జన్మదిన పురస్కరించుకుని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల మధ్యలో ఎమ్మెల్యే చిత్రపటానికి పెట్టుకుని కేక్ కటింగ్ నిర్వహించారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటూ రాబోయే రోజులలో



మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి స్వప్న, గజ్జల మల్లేశం, ఒర్సు రాజేందర్, సురాసి క్రిష్ణ, సోల్తి కిరణ్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా చిరు, బ్యారేస్తుల చైర్మన్ మమ్మద్ కుర్షిత్ పాషా, కేయూ జేఏసీ నాయకులు మంద వీరస్వామి, కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు మట్టెల కుమారస్వామి, మమ్మద్ పాషా, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భీమ వినయ్ కుమార్, సౌరం రాహుల్ వర్ధన్, ఆజాద్ జూని, మహమ్మద్ ఫయాజ్, కరణ్, జూని, అల్వాల రుత్విక్, అల్వల ఋుగ్వేద్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.




# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం..**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం..**

**ఎమ్మెల్యే గా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.**

**రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

*ప్రభాతవార్త సుబేదారి:*




కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారితో కలిస్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు .ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పేదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :** ఆగస్టు 3న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉద్యమసంస్థ ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జనగాం జిల్లాలోని ఎరుకలజాతి విద్యార్థులకు, ఉద్యోగస్తులకు వృత్తిదారులకు ప్రజలకు మండల అధ్యక్షుడు కూరాకుల రవి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కరపత్రం ఆవిష్కరణ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఇందులో భాగంగా ఎరుకలజాతి ఉద్యమ నేతలు సుదీర్ఘకాలం నుంచి ఎరుకల జాతి ప్రజల హక్కుల సాధనకోసం పని చేస్తున్న సంఘ నాయకులు, మండలనాయకులు, జిల్లా నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కూరాకుల రవి మాట్లాడుతూ 1997, ఆగస్టు 3 ఎరుకల జాతిచరిత్రలో ఒకనూతన అధ్యాయం ప్రారంభమైందని ఎరుకల జాతికి స్వీయ గౌరవాన్ని తీసుకురావడంలో ఎరుకల హక్కుల పోరాట సమితి పాత్ర ఎరుకల జాతి మరువలేనిదని, ఎరుకలజాతి ప్రజలకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలలో జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా సామాజిక న్యాయంకోసం పోరాడుతున్న సంఘం ఒక్క ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘమేనని జనగాం జిల్లా ఎరుకల జాతి ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ క్రమంలోనే 28సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ నేపథ్యాన్ని సమీక్షించుకొని 29వ సంవత్సరములో అడుగుపెడుతున్న తరుణంలో భవిష్యత్తు ఎరుకల జాతి ఉద్యమ ప్రకటన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి, ఎరుకల ఉద్యోగ సమైక్య ఉద్యమ నేతలు జిల్లా నాయకులు కూరాకుల సుభాష్, కూరాకుల మంగయ్య, బోలుగుల లక్ష్మణ్, రాయపురం రవి, మండల నాయకుల మానుపాటి యాదగిరి, కూరాకుల ఉప్పలయ్య, కూరాకుల వినయ్, బోలుగుల

## జనగామ వార్త



## స్వయంభు సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :** ప్రముఖ శైవ క్షేత్రాల్లోనూ ఒకటిగా పేరుపొందిన బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ స్వయంభు సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి స్వామివారి ఆలయంలో అర్చనలు, అభిషేకంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులతో కలిసి మంత్రిని పూజల అనంతరం శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సిద్దుల గుట్ట ఆలయ కమిటీ ఛైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఆలయ ఈవో వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, జూనియర్ అధికారి శ్రీనివాస్, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టీబీఎన్ఆర్‌కెఎస్ రాష్ట నాయకులు



**రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :** టీబీఎన్ఆర్‌కేఎస్ భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామం వాస్తవ్యులు మేస్త్రి ద్యాగల పరశురాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన తెలంగాణ భవన నిర్మాణరంగాల కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిపిస్తూ ఆ కుటుంబానికి బీఎన్ఆర్ఎస్ ఏల్లవేళలా తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ గ్రామంలో సీనియర్ మేస్త్రిగా పనిచేసినగా ఎన్నోపనులు చేసిన వారికీ లేబర్‌కార్డు రెన్యువల్ కాకపోవడంతో ఎలాంటి ఇన్సూరెన్స్ వర్తించడం లేదని, కావున ప్రభుత్వం 2009నుండి ఉన్నటువంటి కార్డులకు పూర్తి ఇన్సూరెన్స్ వర్తించేవిధంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి వెల్ఫేర్‌బోర్డు నుండి ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు తూడి అంజయ్య, జిల్లా కార్యదర్శి పోకల శ్రీనివాస్, మండల ప్రచారకార్యదర్శి సందుపట్ల సుధాకర్, కొంగరి సమ్మయ్య, గ్యార మదరు గడ్డం నర్సయ్య, గ్రామంలో ఉన్న కార్మికులంతా పరామర్శించారు.

## మోటకొండూర్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు గా చామల

**మోటకొండూర్ జూలై 21 ప్రభాతవార్త**

మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున మోట కొండూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా చామల మహేందర్ రెడ్డి (వార్త) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ ఉస్మాన్(ప్రజా పక్షం) ,ప్రధాన కార్యదర్శి గా గుర్రాల నాగరాజు (క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ), కోశాధికారి గా కంది చంద్ర కళ వెంకట్రాంరెడ్డి (రాయల్ పోస్ట్), జాయింట్ సెక్రటరీ సుధగాని నవీన్ గౌడ్, (మన తెలంగాణ)సహాయ కార్యదర్శులు గా ,కోల పరశురామ్ (మనం) ,పుల్లె నరేష్ (నవ తెలంగాణ), కమిటీ సభ్యులుగా గట్టికొప్పుల శ్రీనివాస్ (నిజం చేపుతాం) లు ఎన్నిక య్యారు .ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం తో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణం తో పాటు పలు అంశాలను చర్చించారు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందు జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## స్పాట్ అడ్మీషన్లకు ఆహ్వానం

**నర్మెట, జూలై 21 ప్రభాతవార్త :** కస్తూర్బా బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లకు గాను



ఆహ్వానిస్తున్నట్టు ఎస్ఓ బైరోజు రజిత సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆరవ తరగతిలో 15సీట్లు ఎంపి హెచ్‌డబ్ల్యులో ఎనిమిది ఖాళీలు ఉన్నాయని ఆమె ఈ సందర్భంగా ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల బాలికలు స్పాట్ అడ్మిషన్ కోసం నేరుగా పాఠశాలలో హాజరుకావాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 9949412546లో సంప్రదించాలని తెలిపారు.

## ఇంటర్ ఎంఎల్‌టీలో అడ్మిషన్లకు అవకాశం..

**రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం ఖిలాషాపూరం కేజీబివి స్కూల్ ఇంటర్మీడియట్ (ఎంఎల్‌టీ) కోర్సులో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎల్‌టీ కోర్సులో 20సీట్లకు అవకాశం ఉందని, ఆసక్తిగల బాలికా విద్యార్థినీలు ఈనెల 22న (మంగళవారం) స్పాట్ అడ్మిషన్లను పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు 9666930586 నెంబరు సంప్రదించాలని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్ సామర్థం పెంచాలి



**రాజాపేట, జులై 21 ప్రభాతవార్త:** గంధమల్ల రిజర్వాయర్ సామర్థం పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య,సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం లు డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేటలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఎండి దస్తగిరి అధ్యక్షతన జరుగగా వారు పాల్గొని మాట్లాడారు. నాలుగు టిఎంసిలుగా ఉన్న సామర్థ్యాన్ని ఐదు టిఎంసీలుగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 29వ తారీకు వలిగొండలో జరిగే జిల్లా మహాసబలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను పార్టీ కార్యకర్తలు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచిగా అన్ని గ్రామాలలో సిపిఐ పోటీకి ఉంటుందన్నారు. గంధమాల రిజర్వాయర్ ను పూర్తి చేసి అన్ని గ్రామాల చెర్వులు నింపాలని అన్నారు.

## రేషన్‌కార్డుల పంపిణీ



**నర్మెట, జూలై 21 ప్రభాతవార్త :** మండలానికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను తహసిల్దార్ ఎండి.మహసిన్ ముస్తాబ, డిటి కురికాల వేణు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతలో వచ్చిన కొత్త కార్డులు 527సవరణలు చేసిన కార్డులు 861ఆయా గ్రామాలలో డీలర్ల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సింగారం సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్లు సాయి వెంకటేష్, బాలకృష్ణ, వీఆర్ఏలు మామిడాల రాజు, ఎలబోయిన ఐలయ్య, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అతిథి గురుకుల విద్యార్థులకు ఆహార వితరణ

**జనగామ రూరల్, జూలై 21 ప్రభాతవార్త :**



లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు తాటిరవి కుమార్ కూతురి శ్వాసద్వైత జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా పసరమడ్ల గ్రామంలోని అతిథి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆహార వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే విధంగా రఘునాథపల్లి లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్, కోశాధికారి రహీం పాషా, క్లబ్ పూర్వఅధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లబ్ సభ్యులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలి

*దుగ్గొండి, జులై 21, ప్రభాతవార్త*

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎవరు బరిలో నిలిచినా పోటీ చేసినా వారికి అండగా నిలిచి విజయం వైపు అందరు కలిసి కట్టుగా పార్టీ కార్యకర్తలు, కంకణం కట్టుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నర్సంపేట నియోజకవర్గంలో పథకాలు తీసుకొచ్చి విద్య, వైద్య రవాణా సౌకర్యాలు కల్పించిన ఘనత పెద్దిదే అన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల



చంద్రశేఖర్‌రావు బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా కృషి చేశాడన్నారు. రైతుల అవసరానికి పెట్టుబడికి అందేలా రైతుబందు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. నర్సంపేటలో అందుబాటులో ఉంటూ ఎవరికి ఆపద వచ్చిన ఎల్ఓసిలు, సీఎం రిలీఫ్‌ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులు, పార్టీలకు అతీతంగా అదించే విధంగా చేశారన్నారు. దళిత సామాజిక వర్గాలను అభివృద్ధి చేయడంలో ఎంతో పాటుపడ్డాడన్నారు. కరోనా వచ్చిన కాని నేనున్నాంటూ రాష్ట్రంలోనే మొట్టమొదటి హోమ్ ఐసోలోషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కరోనా సమయంలో నర్సంపేట ప్రాంత ప్రజలకు సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందిపల్లి శంకర్, గోనె శంకర్, మహ్మదాపురం సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నాయకులు నాంపెల్లి సుధాకర్, రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి విజయమోహన్, ఊరటి రవి, తాళ్లపెల్లి వీరస్వామి, దారావత్ రాజు, ఊరటి జైపాల్‌రెడ్డి, గుండెబోయిన రవి, కక్కెర్ల సాంబయ్య, ఏడాకుల రమణారెడ్డి, గొర్కటి రాజ్‌కుమార్, ఊరటి రామ్‌చంద్రు, మంద రాజు, అదర్‌సండె రాజు, గొర్కటి రఘుపతి, తదితరులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. మండలంలోని బోజర్వు గ్రామంలో అబ్రపూడి నారాయణ, అలాగే జీడిగడ్డతండాలో గుగులోతు లోకేష్‌లు మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు సిద్దెన రమేష్ ఆయా గ్రామాలకు చేరుకొని వారి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిళి వెంకటరెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి ఈర్యనాయక్, మండల కార్యదర్శి భూక్య మోహన్‌నాయక్, బల్గూరి నరేందర్‌రెడ్డి, అందె వెంకటేశ్వర్లు, మజ్జిగ రాంబాబు, బొంత శ్రీను, రాదారపు బిక్షపతి, బొద్యాలు, కంచ ప్రభాకర్, కనకమల్లు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ అధికార ప్రతినిధి

*చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త*



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్యరెడ్డి సోమవారం కలిశారు. ఇటీవలే కృష్ణచైతన్యరెడ్డి అధికార ప్రతినిధిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞత తెలిపారు. తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా ఇవ్వడం సంతోషమని అదేనమ్మకంతో అందరి సహకారం సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, కార్యదర్శి సాదు నర్సింగరావు, సహాయ కార్యదర్శి గుగులోతు రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్లపైన్నే శునకాల హవా ప్రయాణికులు జరభద్రం

*చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త*

గ్రామాల్లో వీదులే కాకుండా ప్రధాన రోడ్లపై శునకాలు గుంపులు గుంపులుగా ఉండగా ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉన్న దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. ఇప్పటికే ఒకపక్క కోతుల బెడద మరోపక్క శునకాల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కాగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ ముందు ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం వీది కుక్కలు గుంపులు, గుంపులుగా ఉండిపోయాయి. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరే కాకుండా నడిచివెళ్లే వారికి అడుగడుగున ప్రాణభయం పొంచి ఉంది. ఇప్పటికే పలు చోట్ల కుక్కల స్వైర విహారంతో ఎంతో మంది బలై గాయాలైన విషయం తెలిసిందే. అలాంటిది రోడ్లపైన్నే ఇలా వీది కుక్కలు ఉండటం ప్రమాదాలకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. కాగా కోతులు, కుక్కల బడదను నివారించాల్సిన గ్రామపంచాయతీ కాని సంబంధిత అధికారులు కాని ఏమాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## నర్సంపేట రూరల్ బీఆర్ఎస్ యూత్ కమిటీ ఎన్నిక

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*



నర్సంపేట రూరల్ మండల యూత్ కమిటీని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గన్న రాజేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్, పెండ్యాల స్వామి, ప్రధాన కార్యదర్శిగా సంగెం శ్రీకాంత్, అధికార ప్రతినిధులుగా బూస శ్రీశైలం, దారావత్ మహేందర్, ఉపాధ్యక్షులుగా బాషబోయిన ప్రవీణ్, కర్దూరి హరీష్, కొంగర మురళి, అల్లె రాజు, గజ్జి రాము, సహాయ కార్యదర్శులుగా జినుకల అఖిల్, పుట్ట అఖిల్, బయ్య నవీన్, చెరిపల్లి రాజు, కోశాధికారిగా అజ్మీర నరేష్, కార్యవర్గ సభ్యులుగా చిలుక నరేందర్, దారావత్ రాజు, వాంకుడోతు అక్షయ్, కుమార్, మోటం హరీష్, నునావత్ పవన్‌కుమార్, భూక్య సుమన్‌లను మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎన్నిక చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణరెడ్డి తెలిపారు. యూత్ కమిటీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇంచార్జి మోటురి రవి, సీనియర్ నాయకులు బొల్లం బక్కయ్య, గడ్డం రాజు, బగ్గి రాజు, జైకిసాన్, బాణోతు రవి, చిప్ప ప్రశాంత్, సమ్మెట రంగయ్య, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరిక

*నల్లబెల్లి, జులై 21, ప్రభాతవార్త*

మండలంలోని రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్క రాజేష్‌లతో పాటు 45మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె పర్వతాలు, మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేట ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక

*చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆటో యూనియన్ నూతన కమిటిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులుగా సిద్ద ఉపేందర్, గౌరవ అధ్యక్షులుగా కంది కృష్ణారెడ్డి, కంది కృష్ణచైతన్యరెడ్డిలు, బండారి సత్యంలు ఉన్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా జంపాల భాస్కర్, ముఖ్య సలహాదారులుగా ఎండి.బాషా, అంద్ర చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి అనిల్, క్యాషియర్‌గా ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరిగా కరెడ్ల శివలు ఎన్నికయ్యారు. అలాగే కమిటి సభ్యులుగా ననుమాస గవస్కర్, వనపర్తి అనిల్, తాళ్లపల్లి రమేష్, చిన్నపెల్లి శ్రీధర్, వజ్జంతి రంజిత్‌లు ఉన్నారు.

## జిల్లా స్థాయి పద్యపటన పోటీలకు ఎంపికైన మహేశ్వరం విద్యార్థిని

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*



దాశరథి కృష్ణమచార్య శతజయంతి వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి పద్య పఠన పోటీలకు మండలంలోని మహేశ్వరం గ్రామంలో గల జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల విద్యార్థిని ఇజ్జగిరి లేఖన ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప తెలిపారు. నర్సంపేట మండలంలో మొత్తం 54 మంది విద్యార్థులు పాల్గొనగా కేవలం 4 విద్యార్థులు ఎంపిక అయ్యారు. అందులో భాగంగా మహేశ్వరం పాఠశాల విద్యార్థిని లేఖన ఎంపిక అయింది. ఎంపిక అయిన లేఖనకి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# భూపాలపల్లిలో జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో

**దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల డిమాండ్**

*భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. విలేకరులనుద్దేశించి దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జర్నలిస్టులందరు ఏకమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని తగు నిర్ణయాలను ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలో జరిగిన మంత్రుల పర్యటన కార్యక్రమాలను ముకుమ్మడిగా బహిష్కరించారు. ఎమ్మెల్యే అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ధర్నా సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో స్థానిక సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తిలు చేరుకొని విలేకరు లకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టుల నిరసన

*రేగొండ జూలై 21 ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం భూపాలపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేగొండ మండల జర్నలిస్టులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్రెస్ క్లబ్ ఎదుట నినాదాలు చేశారు. గోరి కొత్తపల్లి లో జరిగిన మంత్రుల పర్యటనకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. జర్నలిస్టులకు కనీస గౌరవ, మర్యాదలు లేకుండా మాట్లాడడం ఎమ్మెల్యే పై మండల జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్టెం కోటిలింగం, సామల తిరుపతిరెడ్డి, గాజర్ల తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, బండి కమలాకర్ గౌడ్, సుంకరి శ్రీధర్ పటేల్, బత్తుల ఆనంద్ నేత, బండి సమ్మయ్య గౌడ్, నామాల రమేష్, రొంటాల శంకర్, మంతెన సురేష్, బండారి రాజు, గూనిగంటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణప సముద్రం సరస్సు వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*గణపురం జూలై 21 ప్రభాత వార్త*



మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు వద్ద సోమవారం కుళ్ళిన మృతదేహం లభ్యమైంది. గత రెండు రోజులుగా దుర్గంధం వస్తుండడంతో స్థానికులు గణపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతిచెందిన వ్యక్తి సుమారు 34 ఏళ్ల వయస్సు ఉంటుందని ఎలాంటి వివరాలు తెలియలేదని కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు. చెట్ల మధ్యలో ఉన్న మృతదేహాన్ని స్థానికుల సాయంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు.



## జర్నలిస్టులకు బే షరతు గా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

*గణపురం జూలై 21 ప్రభాతవార్త*



జర్నలిస్టులను అవమానకరంగా మాట్లాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆదివారం మంత్రుల రాక సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టులను ఉద్దేశించి ఏం రాస్తారో రాసుకోండి అని ఏం పీకలేరని మాట్లాడడం దారుణం అన్నారు. జర్నలిస్టుల పట్లఅనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ పో రెడ్డి పూర్ణచందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు.

## యువతకు ఉపాధి కల్పనలో అండగా ప్రభుత్వం

*భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త*



యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష ్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి

*భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్లో లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ...భూపాలపల్లి నియోజకవర్గం లో రాజకీయ నాయకులకు , అధికారుల కంటే భిన్నంగా ఎటువంటి ఆశ లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న పత్రిక ,మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్న . ఈరోజు మీరు అధికారంలోకి రావడానికి అదే అవమానించబడ్డ మీడియా కారణమని మీకు తెలియజేస్తున్నా . జర్నలిస్టు సోదరులు లేకుంటే మీరు చేసిన ప్రోగ్రాములు మీరు చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేవా అని అడుగుతా ఉన్నా మరి ఏ ఆశ లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వానైనా ఎండైనా ఏ సమయంలోనైనా వెనకకుంట జనకకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టిలకు నాయకుల దృష్టికి తీసుకువచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తా ఉన్నారు మీ ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ ఈరోజు మీడియా సోదరులు చేస్తా ఉన్నారు. కాబట్టి తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ల సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాప!!!ణచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి బొజ్జాపెల్లి మహర్షి,రేణుకుంట్ల అరవింద్, బచ్చల చిరంజీవి,గుర్రం నాగరాజ్ లు పాల్గొన్నారు.



# జూలై 28న జరిగే చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

- జాతీయ సంఘం కన్వీనర్ డాక్టర్ వివేక్ హాజరు
- ఫీజులు చెల్లించకపోతే ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం
- చలో కలెక్టరేట్ గోడపత్రిక ఆవిష్కరణ

*పాల్వంచ టౌన్, జూలై 21 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ స్థానిక ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్,గుగులోత్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ జూలై 28న భద్రాద్రి కొత్తగూడెంలో చలో కలెక్టరేట్ కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. 28న జరిగే చలో కలెక్టరేట్ సంఘం జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని, ప్రైవేట్ కళాశాలలో ట్యూషన్ ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఫైనాన్స్ కంపెనీల దగ్గర వడ్డీలు తీసుకొని తిరిగి కట్టలేని పరిస్థితుల్లో యాజమాన్యాలు ఉన్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 3 సంవత్సరాల కాలంగా రీయంబర్స్మెంట్ చెల్లించలేదని, విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తిరిగి అదే విధానాలు అవలంబిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు గత 5 నెలల కాలంగా డైట్ బిల్లులు చెల్లించట్లేదు అని, ప్రతి నెల డేట్ బిల్ చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన మన ఊరు మన బడి పథకానికి ఇంతవరకు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించకపోవడంతో కాంగ్రెస్ హయాంలో రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడినాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని, ప్రైవేట్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు కూడా తెలుగు అకాడమీ పుస్తకాలు ఉచితంగా అందించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కేజీ బీవీలలో విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికై జూలై 28న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కెఎస్ మ్ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జూలై 28 చలో కలెక్టరేట్ గోడపత్రిక ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావి వర్గం, అభ్యుదయవాదులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి సిహెచ్ రామ్ చరణ్,నరేష్, యాకూబ్, అజయ్, సునీల్ , వినయ్, వరుణ్, ఆకాష్, ప్రసన్న, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్న గాంధీ నెహ్రూ కుటుంబాల విధేయుడు ఖర్గే

*పాల్వంచ టౌన్, జూలై 21 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ గాంధీనెహ్రూ కుటుంబానికి విధేయుడుగా ఉంటున్న మహోన్నతవ్యక్తి ఖర్గే అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీళీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసీసీ) అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి మల్లిఖార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బర్త్ డే కేక్ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తొమ్మిదిసార్లు కర్ణాటక శాసనసభ్యునిగా, కేంద్ర కార్మిక, రైల్వే మంత్రిగా, లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నాయకునిగా, అనేక పదవులను చేపట్టారన్నారు. ఖర్గే నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కాపా శ్రీనివాసరావు, తదితరులున్నారు.

# ఏఐసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై21,ప్రభాతవార్త:*



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం జిల్లాకేంద్రంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్‌నాయక్ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యనభ్యసించి న్యాయవాద వృత్తితో పాటు విద్యనభ్యసించి రాజకీయాలపై మక్కువతో కాంగ్రెస్‌పార్టీతో ఆరంగ్రేటం చేశారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీకి వరుసగా తొమ్మిది సార్లు ఎన్నికైన తొలి భారతీయ రాజకీయ నాయకుడు మల్లికార్జునఖర్గే అని కొనియాడారు. వారు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రంగౌడ్, చెన్న సీతరాములు, సంపంగి రామచంద్రు, వెంకటస్వామి, శంకర్‌నాయక్, దుర్గేష్, భూక్య విజయ, గఫూర్, ఇంతియాజ్, యుగంధర్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉనుక లారీలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త జులై 21*



సాయంత్రం అయితే చాలు అధికలోడుతో నిమ్మలంగా బయటకు వస్తూ రహదారి నిండుగా దర్శనమిస్తున్న ఊనుక లారీలు మండల కేంద్రం మీదుగా అధికలోడు తో కరెంటు తీగలకు తాకుతూ ప్రమాదపు అంచున ఉనుక లారీలు ప్రయాణిస్తున్నాయని ఒకానొక దశలో లారీలు వస్తున్నాయని భయంతో కరెంటు సరఫరా కూడా నిలిపివేసే అంత పరిస్థితి మారిపోయిందని పలువురు వాపోతున్నారు ఇంత జరుగుతున్న ఉన్నతాధికారుల చూసి చూడనట్లు వదిలేయడంతో పర్యవేక్షణ కొరవడి ఇదంతా జరుగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ : విద్యుత్ ఏడి రవి

## ట్రాన్సఫార్మర్‌కు మరమత్తు వస్తే తక్షణమే మరో ట్రాన్సఫార్మర్

*నెల్లికుదురు,జులై 21, ప్రభాతవార్త*



విద్యుత్ విషయంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంతో పాటు, ట్రాన్సు ఫార్మర్ మరమత్తు వస్తే తక్షణమే మరో ట్రాన్స ఫార్మర్‌లను అందచేస్తూ రైతుల పంటలకు విద్యుత్ శాఖ అండగా ఉంటున్నట్లు విద్యుత్ ఏడి రవి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... మండలంలోని పార్వతమ్మగూడెం శివారులో 100కెవి విద్యుత్ ట్రాన్సు ఫార్మర్ మరమత్తు (పేయిల్)కావడంతో ఈ విషయాన్ని రైతులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొచ్చిన 24గంటల్లోనే ఏఈ సింధు నేతృత్వంలో మరో ట్రాన్సు పార్మర్‌ను బిగించి సోమవారం విద్యుత్‌ను అందచేయడంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. విద్యుత్ సేవలో విద్యుత్ సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారని, విద్యుత్ సమస్యలు వస్తే విద్యుత్ అధికారులకు తెలియచేయాలని, అధికారులకు తెలియచేయకుండా విద్యుత్ పనులను రైతులు స్వంతంగా చేసుకుని ప్రమాధాలను కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సబ్‌స్టేషన్ ఏఈ సిందు, ఏడిఈ చలపతి, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కొండం అనసూర్యకు ఎమ్మెల్సీ నివాళులు

*మహబూబాబాద్ టౌన్,జూలై21,ప్రభాతవార్త:*



జిల్లాలోని మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన డిఎస్పి కొండం పార్ధసారథి మాతృమూర్తి కొండం అనసూర్య ఇటీవల మరణించారు. సోమవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# మానుకోట ఆటోమొబైల్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ టౌన్,జూలై21,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆటోమొబైల్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మైపాల్‌రెడ్డి, ప్రభాకర్, శేషయ్య, జనార్ధన్, కార్యదర్శిగా దొంతోజు రమేష్, కోశాధికారిగా పూర్ణచందర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మాడుగుల వెంకటేశ్వర్లు, రమేష్, హరీష్, విజయ్, మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మా ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు నూతన కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నగూడూరు మండల ఫొటోగ్రాఫర్స్ కమిటీ ఎన్నిక

*చిన్నగూడూరు,జూలై21,ప్రభాతవార్త:*

చిన్నగూడూరు మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మహబూబాబాద్ జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు తోట సుభాష్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా గాడిపెల్లి శేఖర్ గౌడ్, గౌరవ ప్రధాన కార్యదర్శిగా సతీష్, మండల అధ్యక్షునిగా బత్తిని శ్రీనుగౌడ్, మండల ఉపాధ్యక్షులుగా గంధసిరి ఉపేందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ప్రకృతి కరుణించింది.. ఈ సీజన్‌లోను మంచి ఫలితాలు సాధిస్తాం

**రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి, రైతు భరోసా అందించాము**

**ఖమ్మం జిల్లా బోనకల్ స్థానిక రైతు వేదిక కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**బోనకల్, ప్రభాతవార్త:** ఈ సీజన్లోనూ ప్రకృతి మన రాష్ట్రంపై కరుణ చూపించింది.. గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం, సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించిన ప్రస్తుతం విస్తృతంగా వర్షపాతం నమోదవుతుంది, రైతులు పంటలవరంగా ఇబ్బంది లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారు యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం మూలంగా క్రమంగా ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లు జిల్లాల్లో జాగ్రత్తగా సమన్వయం చేసుకుంటే యూరియా సమస్యను అధిగమించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు మండలాల వారిగా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. 10 సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందుతున్నాయని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సందర్శించి, బీపీదీ లకు టార్గెట్లు ఫిక్స్ చేస్తే సీజనల్ వ్యాధులను అధిగమిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.నాగార్జునసాగర్ కు వరద నీరు చేరుతుంది, నాగార్జునసాగర్ కు పైన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుగా ఉన్నాయని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పుడు కూడా జూలై చివర్లోనే నీటి ప్రవాహాలు కనిపిస్తాయి అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు దృష్టి పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.



## బాధితులను ఆదుకుంటున్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే కోరం**

**ఇల్లెందు, జులై 21, ప్రభాతవార్త:** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 85 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.27 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సల అనంతరం ఆసుపత్రి ఖర్చులను సియంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు తీసుకున్న తమ చెక్కులను బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం పూర్తి కావస్తున్నదని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరడంలో కాస్త ఆలస్యమవుతున్నదని తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ,మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, 24 వార్డుల ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్ 24న నిర్వహించాలి

**మంత్రి తుమ్మల**

**నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి**

**వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి**

**ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి**

**ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**



**ఖమ్మం బ్యూరో జూలై 21, ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోదుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కొ డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కొ అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఇల్లందు టౌన్, జులై 21, ప్రభాతవార్త:** పట్టణంలోని రెండో వార్డులో కాళీమాత గుడి వెనుక స్మశాన వాటికకు వెళ్లే దారిలో తాత్కాలిక ఇనుప బ్రిడ్జి, వైకుంఠధామం నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడారు. స్మశానానికి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి చేశారన్నారు. వర్షాలు కురుస్తున్నందున తక్షణమే మిగిలిపోయిన బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. గత ప్రభుత్వం వైకుంఠధామానికి రూ.30 లక్షలు కేటాయించిందన్నారు. అయితే పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. చేసిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్, సలీం, మల్లేశ్వరి, యాదగిరి, శ్యామ్, నాగరాజు, సంపత్ తదితరులు ఉన్నారు.

## ఆదివాసీ జోలికి వస్తే అంతం తప్పదు

*కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జీవో నెంబర్ 49 ని ప్రవేశ పెట్టడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మండల బంద్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఈనెల 21న బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ఏజెన్సీ మండలాలు బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సోమవారం మండల మండల కేంద్రంలో బంద్ లో పాల్గొన్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసీ ప్రజా సంఘాలు,ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసి దొర పటేళ్ల సంఘం బందులో పాల్గొని బంధుని విజయవంతం చేయడం జరిగింది. ఈరోజు బందుకు సహకరించిన మండల ప్రజలకు వర్తక వ్యాపారులకు కృతజ్ఞతలు తెలుపుతూ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, మల్లెల రాము మాట్లాడుతూ "కుమ్రం భీం"ఆసిఫాబాద్ జిల్లాలో జీవో 49 నీ రద్దు చేయాలనీ ఆదివాసీల అస్థిత్వాన్ని, సాంస్కృతి సంప్రదాయలను ఐదవ షెడ్యూల్ హక్కులు చట్టాలు కాపాడాలని జీవో నెంబర్ 49 ద్వారా ఏర్పాటు చేయబోతున్న కొమరం భీం కన్వర్జేషన్ కరిడర్ కోసం లక్షన్నర ఎకరాల అటవీ భూమిని వన్యప్రాణి సంరక్షణ కోసం 600 కోట్ల రూపాయల కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ని కలుపుకొని కన్వషన్ కెరడర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. జీవో 49 అమలుతో ఆదివాసీల ఆస్తిత్వం దెబ్బతింటుందని ఏటూర్ నాగారం భద్రాచలం ఆసిఫాబాద్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసులు కనుమరుగు అయ్యే



అవకాశం ఉంది కాబట్టి ఆ జీవో ను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి సంఘాలు పలు డిమాండ్స్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీలను పునరుద్ధం చేసి ఐటిడి ఎలా పరిధిలో ఉన్న 29 శాఖల జీవులను కలిపి చట్టం చేయాలి. ట్రైబల్ అడ్వైజర్ కమిటీ నీ ఏర్పాటు చేయాలి జో వరంగల్ స్థానంలో మరో జీవుల ఏర్పాటు చేసి ఆదివాసులకు ఐటిడి ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీలు ప్రకటించాలి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి మంత్రి ఆదివాసి ఎమ్మెల్యేలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించి ఐదవ షెడ్యూల్ చట్టాలను హక్కులను కాపాడాలి, పెండింగ్ లో ఉన్న ఆదివాసీ సాగు భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్ట బుక్ లు ఇవ్వాలి.ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన జిల్లా మండల నాయకులు కుంజ నర్సింగ రావు, పూనేం సందీప్ దొర, ఈక విజయ్, మల్లెల సారయ్య,ఈసం రామ స్వామి, లక్ష్మి నర్సు, సమ్మయ్య, జీవన్, మోకాళ్ళ సుధీర్, ఈక వెంకట్, లక్ష్మి నారాయణ, వట్టం శ్రీను బాబు,ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్దబోయిన బిక్షం, చుంచ్చ సారయ్య, వాసం కిష్నేదర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు వద్ద ముంపుకు గురైన పొలాలు

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*



మండలంలోని భూపతిపేట-సీతానాగారం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన కల్వర్టు వద్ద పొలాలు నీటి ముంపుకు గురైన సంఘటన సోమవారం జరిగింది. ఈ రెండు గ్రామాల మధ్య వరద నీరు ప్రవహించే కాలువపై నూతనంగా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టారు. కొద్ది రోజుల క్రితమే కల్వర్టు స్లాబు వేసిన సమయంలో సెంట్రింగ్కు బదులుగా ఉపయోగించిన మట్టిని తొలిగించకపోవడంతో సోమవారం కురిసిన భారీ వర్షానికి వచ్చిన నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేక పక్కనే ఉన్న పొలాలను కమ్మేసింది. వర్షానికి పై నుండి వస్తున్న వరదతో పాటు పక్కనే ఉన్న రాళ్లచెరువు మత్తడి పడితే పొలాలు పూర్తిగా ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలు ముంపుకు గురైన విశయాన్ని సదరు కాంట్రాక్టర్ ధృష్టికి తీసుకుపోగా సోమవారం సాయంత్రం కొంతమేర కాలువ తీయించాడని భూపతిపేట మాజీ సర్పంచ్, రైతు మందారపు సాంబయ్య తెలిపారు. అయితే కల్వర్టు కింద ఉన్న మట్టి పూర్తిగా తీస్తే తప్ప నీటి వరద సాఫీగా వెళ్లదని, అప్పటి వరకు పొలాల్లో నీరు అలాగే కమ్మి ఉంటే తమతో పాటు మరి కొందరు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసాడు. కల్వర్టు కింద ఉన్న మట్టిని పూర్తిగా తొలిగిస్తే పక్కనే తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోతందన్న సాకుతో సోమవారం సాయంత్రం కల్వర్టు వద్ద చిన్న కాలువ మాత్రమే తీయించారని, ఇంజనీరింగ్ అధికారులు వెంటనే దీనిపై ధృష్టి సారించి కల్వర్టు కింద ఉన్న మట్టిని పూర్తిగా తీయించి తమ పొలాలకు నష్టం జరగకుండా చూడాలని రైతు సాంబయ్య కోరారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, జిల్లా అధనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమెదు అయిందని రాష్టంలో తక్కువనమోదైన, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నాం, పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసారు.అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలని 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు.యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని పేర్కొన్నారు.స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు. ఆందోళన అవసరం లేదు.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది అన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి, రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు ,ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు.గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది అన్నారు.రేషన్ కార్డు విలువ రేషన్ షాపు విలువ పెరిగిందని అన్నారు.ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కోఆర్డినేట్ చేసు కోవాలని,ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని ముఖ్యమంత్రి విడియే కాన్ఫరెన్స్ లో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏవో శ్రీధర్ రెడ్డి, డిటిడిఓశంకర్, డీఎస్ఓ మోహన్ బాబు, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, డి సి ఓ పద్మజ ,అదికారులు, సిబ్బంది , పాల్గొన్నారు.






## పాత ఇంటి టేకు కలప సాధనం

కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త అక్రమంగా పాత ఇంటి టేకు కలపను వాహనాలు ఆదివారం రాత్రి తరిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో చాకచక్యంగా బీట్ ఆఫీసర్ రాకేష్ స్వాధీన పరచుకొని కొత్తగూడ రేంజ్ కి తరలించామని రేంజ్ అధికారి వజహత్ తెలిపారు. కడప ను నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఏ పి 36 టీ ఏ 6163 బుల్లోరా వాహనంలో తరలిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కలప సుమారు రెండు లక్షల పైగా ఉంటుందని తెలిపారు.

## నేడు కస్తూర్బా కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఆ కళాశాల ప్రత్యేకాధికారి సునిత తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్ కొరకు ఎంపిసి గ్రూప్లో 15 సీట్లకు అవకాశం ఉందని, ఆసక్తి గల అర్హులైన బాలికలు ఈనెల 22న కస్తూర్బా కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చని కోరారు. పూర్తి వివరాలకు 7013363069 నంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

## యువకుడిపై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*

బహిర్భూమికి వెళ్లిన సమయంలో తనపై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, బ్లేడ్లతో దాడి చేసారని మండలంలోని కొల్లాపురం శివారు ఇప్పలతండా గ్రామానికి చెందిన దారావత్ సాయి అనే యువకుడు గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. తమ తండా సమీపంలోని చెరువుకట్ట వైపు సోమవారం మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్లిన సమయంలో ముఖాలకు ముసుగులు ధరించి వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, బ్లేడ్లతో తనపై దాడి చేసి మెడపై, ఛాతిపై, చేతులపై గాయపరిచారని, తన మొబైల్ఫోన్ను కూడా పగులగొట్టారని యువకుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆ సమయంలో తన అన్న శివాజి పేరు ప్రస్తావించారని, అతని కోసం నెల రోజులుగా వెతుకుతుంటే దొరకడం లేదంటూ తనపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో ఆరోపించాడు. వారి నుండి తప్పించుకొని ఇంటికి వెళ్లిన తనను కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని, తనపై దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాయి తన ఫిర్యాదులో పోలీసులకు విజ్ఞప్తి చేసాడు.

## హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి

*కేసముద్రం, జూలై 21, ప్రభాతవార్త*

ఆలయ అర్చకులు, పురోహితులు హిందూ ధర్మ రక్షణ కొరకు పాటుపాడాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక, పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్కుమార్ కోరారు. కేసముద్రంలోని రామాలయంలో సోమవారం జరిగిన మందిర అర్చక, పురోహిత్ ప్రఖండ సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ సమాజంలో అర్చకులు, పురోహితుల పాత్ర విశిష్టమైనదని, హిందూ సమాజాని జాగృత పరచడంలో కీలక భూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణమోహన్, మేరుగు నరేష్, దిలీప్, కొమ్ము కేశవరావు, కరుణాకర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మందిర అర్చక పురోహిత్ ప్రఖండ కమిటీని నియమించినట్లు ప్రకటించారు. ప్రముఖ్ గుడి అనంతరాములు, సహప్రముఖ్ పుల్లెల విజయభాస్కరశర్మ, సంపర్క్ ప్రముఖ్ బెజ్జంకి శరత్చారి, సేవా ప్రముఖ్ యశ్వంత్చారి, బ్రాహ్మణేతర పూజారి అరింధల ప్రభాకరచారి, ప్రశిక్షణా ప్రముఖ్ గాంతి వెంకటరెడ్డిలను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా గంప శ్రావణ్కుమార్ను జిల్లా బ్రాహ్మణ పూజారి కమిటీ ప్రముఖ్గా నియమించినట్లు తెలిపారు.



# అభివృద్ధి సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డు రావు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం గణపురం మండలం, చెల్పూర్ లో 5.50 కోట్లు కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మనం చేపట్టే మంచి కార్యక్రమాలకు ఎపుడు దేవుని ఆశీస్సులు





ఉంటాయని, అన్ని వేళలా సహకరిస్తారని తెలిపారు. ఈ ప్రాంతం సస్య శ్యామలం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లపుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దివంగత నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలని సంకల్పించారని, ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, దాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్న 10 నెలలో 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 500లకు గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్యసేవలకు 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని తెలిపారు. 5 లక్షల కొత్త రేషన్ కార్డు లతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షలు ఇస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్ల మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో అదనంగా 1500 ఇళ్ల ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామన్నారు. ప్రతి సోమవారంఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. కర్ణాల కుంట 180 ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇస్తామని పేర్కొన్నారు. సత్తన్న ను ఎలా గెలిపించి ప్రభుత్వాన్ని నిలబెట్టారో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఈ ప్రభుత్వానికి మీ అస్సీస్సులు, గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు. సంవత్సరం కాలం నుండి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళుగా భావించి నడిపిస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వ





యాయంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు చేసినట్లు తెలిపారు. 15 వేల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేశామని, 5వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని తెలిపారు. నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేస్తుందని తెలిపారు. చెల్పూర్ లో 5 కోట్ల 50 లక్షలు తో లక్షల కే టి పి సి ఎస్ ఆర్ నిధులతో బస్టాండ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గణపురంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని మహిళలకు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం కొరకు 20 ఎకరాల కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుకు సబ్సిడీ ఇస్తుందని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలు ఎదగాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ గ్యాస్ వివరించారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గోరి కొత్తపల్లి, టేకుమట్లలో 6 కొట్లతో ప్రభుత్వ భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గోరి కొత్తపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందల సంవత్సరాలు నుండి నియోజక వర్గంలో భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. భూ భారతి చట్టంతో 12 సంవత్సరాలు మోకాపై ఉంటే పట్టాలు జారీ చేయు విధముగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనునిత్యం పని చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాకు బై పాస్ రోడ్డు, మైనింగ్ కళాశాల, పాలి టెక్నిక్ కళాశాల, డిబిఎం 38 కాలువకు 320 కోట్లు మంజూరు చేయాలని సూచించారు. దీని వల్ల 44700 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఎడ్ సలోమం, ఆర్ ఎం విజయ భాను, డిఎం ఇందు, సింగిల్ విండో చైర్మన్లు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

---

### కార్టూన్ పోటీల్లో సత్యనారాయణకు

# జాతీయస్థాయి ప్రథమ బహుమతి

**-అధికార భాషా సంఘం అధ్యక్షుడు బుద్ధ ప్రసాద్**

**-చేతుల మీదుగా సత్కారం, బహుమతి స్వీకరణ**



**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

ప్రముఖ సాహితీవేత్త మామిడిపూడి రామకృష్ణయ్య స్మారకార్థం విశాలాక్షి మాస పత్రిక 16వ వార్షికోత్సవం సందర్భంగా 'గ్రంథాలయాలు నేటి స్థితి' అనే అంశంపై జాతీయస్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా ఖజానాధికారి, ప్రముఖ చిత్రకారుడు వెంటపల్లి సత్యనారాయణ ప్రథమ బహుమతి గెల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు టౌన్‌లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభాపతి, తెలుగు భాషా సంఘం అధ్యక్షులు బుద్ధ ప్రసాద్, ఆ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకన్నారు. వెంటపల్లి గారు ఇప్పటికే చిత్రకకళ, కార్టూన్ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 30కి పైగా అవార్డులు అందుకున్నారు. ఒక్క కార్టూన్ రంగంలోనే 20అవార్డులు అందుకోగా, ఒక్క తెలుగు భాషపై నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్టూన్ పోటీలలో రెండు సార్లు ప్రథమ బహుమతులు, రెండు సార్లు ద్వితీయ బహుమతుల గెల్చుకున్నారు. 2020లో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా అన్న పేరుతో వేసిన కార్టూన్ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఓట్లు సాదించి ఏకంగా అమెరికన్ పొలిటికల్ ప్రెస్ కార్టూనిస్ట్ కెవిన్ కాల్‌కల్లాఘర్‌ను సైతం ఓడించి ఆ సంవత్సరం ప్రపచం ఉత్తమ కార్టూనిస్ట్ అవార్డు అందుకోవడంతో పాటు 2వేల నార్వే క్రోన్స్ నగదు బహుమతిని కూడా సొంతం చేసుకున్నారు. అదేవిధంగా కరోనా కార్టూన్ల పేరుతో ఒక అందమైన కార్టూన్‌ల బుక్‌ని కూడా ప్రచురించారు. ఖమ్మం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో నేటికి వెంటపల్లి వేసిన చిత్రాలు వీక్షకులను అలరిస్తున్నాయి. 64కళలు.కాం అనే అంతర్జాల పత్రిక ద్వారా ఈ ఆర్టికల్స్ 27దేశాల ప్రజలు వీక్షిస్తున్నారు. వీరి కళా సేవను గుర్తించి 2017లో లలితాకళా అకాడమి న్యూఢిల్లీ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన జాతీయస్థాయి దృశ్య కళా రచయితల సదస్సుకి తెలుగు భాష తరుపున ఆహ్వానం పంపిన నలుగురిలో వీరు ఒకరు కావడం గొప్ప గౌర్వకారణం. ఉద్యోగ పరంగా జిల్లా ఖజానాధికారిగా ఎన్నో ఒత్తిడిలతో కూడుకున్న వృత్తిని ఎంతో చక్కగా నిర్వహిస్తూనే మరో ప్రక్కన తన ప్రవృత్తి అయిన చిత్రకళ, కార్టూన్, చిత్రకళా సాహిత్యంలో విశేష కృషిచేస్తున్న వెంటపల్లి కళా కృషిని జిల్లా కలెక్టర్‌తో సహా పలువురు జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటేడ్, నాన్ గెజిటేడ్ అధికారులు అభినందిస్తున్నారు.

---

## రేషన్ కార్డుల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లాలోని రెండు నియోజక వర్గాలలో రేషన్ కార్డు పంపిణీ పై సమావేశం నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ,పౌర సరఫరాలు, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుండి 10వ తేది వరకు రేషన్ కార్డులు పంపిణీకి అన్ని మండలాల వారిగా షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. మంగళవారం నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎరువులు, విత్తన దుకాణాలాల్లో తప్పని సరిగా స్టాకు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనవు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబు, ఇరిగేషన్ ఈఈలు తిరుపతిరావు, ప్రసాదు, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

